క్లుప్తంగా

నవధాన్యాల సాగుతో భూసారం



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం రిసోర్స్ పర్సన్ మెట్ట ధనుంజయ అన్నారు. మండలంలోని ఎస్ఎంపురం పేటలో గురువారం నవధాన్యాల సాగుపై అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం నవధాన్యాల సాగుకు అనుకూలంగా ఉందన్నారు. 30 రకాల విత్తనాల సాగుకు రైతులు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్రధాన పంటకు వీటిని సాగు చేయాలన్నారు.

యువ టూరిజం క్లబ్‌లతో పర్యాటకాభివృద్ధి



సంగమేశ్వరాలయం వద్ద టూరిజం క్లబ్ విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: యువ టూరిజం క్లబ్ విద్యార్థులు పర్యాటక ప్రదేశాల గురించి విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల జిల్లాలో టూరిజం అభివృద్ధి చెందుతుందని జిల్లా పర్యాటకశాఖాధికారి ఎస్.నారాయణరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీలో న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు యువ టూరిజం క్లబ్‌లో భాగంగా సంగమేశ్వరాలయం, పాండవుల మెట్ట తదితర ప్రదేశాలను గురువారం సందర్శించారు. పాఠశాల కోఆర్డినేటర్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు డీవీఎన్ పట్నాయక్ పర్యాటక ప్రదేశాల చారిత్రక వైభవాన్ని వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ సంతోష్‌కుమార్, సుజాత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీదులో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జి.టి.రోడ్డులో జామియా మసీదు వద్ద గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు జరిగింది. ముస్లిం సోదరులంతా పాల్గొని ముందుగా ప్రార్థనలు చేశారు. అనంతరం విందు ఆరగించారు.

ప్రమాదాలకు నిలయం



మూడు రోడ్ల జంక్షన్

లావేరు: మండలంలో తామాడ గ్రామం సమీపంలోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నుంచి నేతేరు, లక్ష్మీపురం గ్రామాలకు, పట్నవానిపేట, రేగపాలేం గ్రామాలకు వెళ్లడం కోసం బీటీ రోడ్డు ఉంది. అయితే ఇక్కడ ఎటువంటి స్పీడు బ్రేకర్లు గానీ, ప్రమాద హెచ్చరిక బోర్డులు గానీ ఏర్పాటు చేయలేదు. అలాగే రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. అందువలన ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

దోమల నివారణకు చర్యలు

సరుబుజ్జిలి: దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా మలేరియా నివారణ అధికారి పి.వి.సత్యనారాయణ తెలిపారు. వెన్నెవలస జవహర్ నవోదయ, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మలేరియా, డెంగీ, ఫైలేరియా వ్యాధులు సోకకుండా సింథటిక్ పైరిత్రి ద్రావణాన్ని గురువారం పిచికారీ చేయించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మోహనరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

ఆమదాలవలస: వేసవి నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని వైఎస్సార్ సీపీ మున్సిపల్ మాజీకౌన్సిలర్ దుంపల శ్యామలరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని జ్యుడీషియల్ కోర్టు ఎదురుగా గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికులకు మజ్జిగ, మంచినీరు అందజేశారు. పార్టీ నాయకులు ఎండా విశ్వనాథం పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

సారవకోట: సారవకోట పోలీసుస్టేషన్‌లో శుక్రవారం 2 ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్ఐ అప్పారావు ఒక ప్రకటన లో తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న కేసులో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.



కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న అభయాంజనేయ ఆలయంలో..



శ్రీకాకుళం కల్చరల్: తుమ్మావీధిలో కల్యాణ వేడుకలు



శ్రీకాకుళం రూరల్: వప్పంగి కోదండ రామాలయంలో...



శ్రీకాకుళం కల్చరల్: కాలభైరవాలయంలో రాములోరి కల్యాణం

మా ఊరి దేవుడు.. అందాల రాముడు!

- వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు
- ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం
- కిటకిటలాడిన రామాలయాలు

శ్రీరామనవమి సందర్భంగా రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు అనంతరం సీతారాముల కల్యాణ మహోత్సవాలతో కళకళలాడాయి. పందిరిరాట, యజ్ఞోపవేత ధారణ, మంగళ సూత్రధారణ, తలంబ్రాలు పోయడం వంటి ఘట్టాలతో కల్యాణ వేడుకను వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



నారాయణ తిరుమల మండపంలో..



కోదండరామాలయంలో ఉత్సవమూర్తులు



ఫాజుల్‌బాగ్‌పేటలో తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు



శ్రీకాకుళం కల్చరల్: మండలవీధిలో కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎం.వి.పద్మావతి దంపతులు



ఎచ్చెర్ల క్యాంపస్: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం కల్చరల్: మంగువారితోటలో..



శ్రీకాకుళం కల్చరల్: హుడ్కోకాలనీలో కల్యాణం



శ్రీకాకుళం కల్చరల్: పి.ఎన్.కాలనీ వరసిద్ధి వినాయక ఆలయంలో..



శ్రీకాకుళం కల్చరల్: డీసీసీబీ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



శ్రీకాకుళం కల్చరల్: పుణ్యపువీధిలో సామూహిక పూజలు



జి.సిగడాం: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



లావేరు: వెంకటాపురం రామాలయంలో పూజలు



రణస్థలం: కోస్టలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్ఎంపురంలో సామూహిక పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



లావేరు: పెదలింగాలవలసలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల: ధర్మవరంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలో అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం



రణస్థలం: జేఆర్‌పురంలో అన్నదానం చేపడుతున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: బీఆర్ఏయూలో శ్రీరామ నవమి వేడుకల్లో విద్యార్థులు



జి.సిగడాం: అన్నదానంలో పాల్గొన్న భక్తులు

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

జి.సిగడాం: మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, వాన వెంకటరమణ, మండల వైఎస్సార్‌సీపీ మహిళా కన్వీనర్ కంది రమాదేవి, ఏపీఎం రెడ్డి రామకృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటరమణ

ఆసరా సంబరాలు నేడు

మండల కేంద్రంలో ఆసరా సంబరాలు శుక్రవారం నిర్వహించనున్నట్లు వెంకటరమణ తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలని కోరారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జి.సిగడాం: పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని హెచ్ఎం జయలక్ష్మి అన్నారు. మండలంలోని సంతవురిటి గ్రామంలో పోషణ్ పక్వాడా సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరఫరా చేస్తున్న పోషకాహార ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల సన్యాసిరావు, చందనాల గణపతి, సూపర్వైజర్ రజినీ, చిత్తిరి జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు కుప్పిలి ఉమామహేశ్వరి, పూర్ణిమ, వరలక్ష్మి, పేడాడ పెద్దలక్ష్మి, శాంతమ్మ, భారతి, ఏఎన్ఎం కుప్పిలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సాయి సన్నిధిలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



సాయిబాబాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: మండల కేంద్రంలోని జేఆర్‌పురం పంచాయతీ గరికిపాలెం కాలనీలో కొలువైన సాయిబాబాను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి శ్రీను, నారాయణశెట్టి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ముగిసిన మందలమ్మ ఆలయ వార్షికోత్సవం

సారవకోట: మండలంలోని బొంతు జంక్షన్‌లో మందలమ్మ ఆలయ వార్షికోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

బాబోయ్ కుక్కలు

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రం ఎల్.ఎన్.పేటతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చికెన్, చేపల మార్కెట్‌ల వద్ద వ్యర్థాలు తింటూ ప్రయాణికులు, ద్విచక్ర వాహన దారులపై దాడి చేస్తున్నాయి.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

మెళియాపుట్టి: ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజన యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు (ఎస్పీ కప్) ప్రారంభించినట్లు పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు తెలిపారు. గురువారం పెద్దమడి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఎస్పీ క్రికెట్ కప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయని చెప్పారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలని కోరారు. టోర్నీలో 20కి పైగా జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎస్సై టి.రాజేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: యువత క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఎస్ఐ ఎం.గోవింద అన్నారు. కమ్యూనిటీ పోలీస్‌లో భాగంగ ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపాలన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ ఉంటుందన్నారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. కార్యక్రమములో ఏఎస్ఐ సింహాద్రి పాల్గొన్నారు.

పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం సమీపంలోని రియల్ ఎస్టేట్ మైదానంలో గురువారం ఎస్పీ కప్ వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్‌కప్–2022 పోటీలను పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. స్నేహపూరిత వాతావరణం కలిగించడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. విజేతలకు ఎస్పీ రాధిక చేతుల మీదుగా ట్రోఫీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.కామేశ్వరరావు, పీడీ శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడి వీడితేనే విజయం

ఆమదాలవలస రూరల్: విద్యార్థులు ఒత్తిడి వీడి పట్టుదలతో శ్రమిస్తే విజయం తప్పక సిద్ధిస్తుందని శివాని ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ సనపల నర్సింగరావు అన్నారు. చిట్టివలసలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా గురువారం ఒత్తిడిని అధిగమించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విషయాన్ని పాజిటివ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జలుమూరు రవిబాబు, కుసిమి పీహెచ్‌సీ వైద్యులు కె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న నర్సింగరావు

ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు



శ్రీకాకుళం కల్చరల్: కూచిపూడి నృత్య ప్రదర్శన



ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీరామ నవమి వేడుకల్లో చిన్నారులు





ఎచ్చెర్ల క్యాంపస్: నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీరామ నవమి సందర్భంగా అంబేద్కర్ యూనివర్సిటీలో గురువారం నిర్వహించిన సీతారామ కల్యాణంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ ఉదయ్ భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బీవీ రమణ మూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జరుగుళ్ల శంకరరావు, వేద పండితులు సంతోష్ శర్మ కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో చిన్నారులు క్షీరజ్, అంకిత, అలేఖ్య, దిలీప్, కీర్తి, కావ్య, సుశ్మిత, దీక్షిత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం కల్చరల్: కలెక్టర్ కార్యాలయం రోడ్డులోని శక్తి ఆంజనేయ, సీతారామ స్వామి మందిరంలో జరుగుతున్న కల్యాణ ఉత్సవాల సందర్భంగా సంప్రదాయం కళాగురుకులం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో సంప్రదాయం డైరెక్టర్ స్వాతీ సోమనాథ్, ఆలయ కమిటీ సభ్యులు గుత్తు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకర్స్ కాలనీలోని సత్యసాయి బృందావనంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ కథా గానం ప్రదర్శన ఏర్పాటు చేశారు. డాక్టర్ టి.సమీర్ నందన్ టీం 'దైవ కథా గానం' చక్కగా సాగింది.